Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 2-9-1944 No 124

విడిప్రతిక ఒకఅణా.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

రుమేనియా రాజధానిలో సోవియట్‌సేనల ప్రవేశము

జర్మనీసేనల ప్రతిఘటన అంతమైనది

పెనారోలో మిత్రసేనలు

గోతికు రక్షణ శ్రేణులపద్ద తీవ్రసంగ్రామం

లండన్, ఆగస్టు 31: దక్షిణపు వైపు నుండి మిత్రసేనలు పెసారో నగరం ప్రవేశించినవి. గాలిసు మ్మటముల ద్వారా దింపబడిన జర్మను సేనలు పెసారోనుండి మిత్రసేనలను తిరుమగొట్ట పట్టునలతో పోరాడినవి గాని అనుకూల ఫలితం కలుగలేదు. పెసారోనగరం గోతికు రక్షణశ్రేణి సముద్రతీరం కలియుస్థలమునందున్నది.

అష్టమసైన్యం సేనలు ప్లాగి యా నదిని దాటి గోతికు రక్షణ శ్రేణి యందున్న జర్మనులతో పోరాటం ప్రారంభించినవి. ఈ ప్రాంతంలో శత్రువులు తీవ్ర ప్రతిఘటన పలుపుచున్నారు. మరొక వైపున మిత్రసేనలు పైబళ ఆర్నో లోయలను దాటి గోతికురక్షణ శ్రేణులను సమీపించినవి.

కాని ఆ రక్షణ శ్రేణులపద్ద తీవ్రమగు ప్రతిఘటనవై అన్నిసన్నాహములు గావించుకొనుటకు జర్మనులకు వ్యవధి లేకపోయెనని సైనిక నిపుణులు అభిప్రాయపడుచున్నారు. ప్రస్తుతం జర్మనుసేనలు రక్షణశ్రేణి జనుకవైపునుండియే పోరాటం సాగించుచున్నవి. మిత్ర విమానాలు కడచిన నాలుగు దినముల నుండి ఈ శ్రేణి యందలి ప్రధాన కేంద్రములపై అగ్నివర్షం కురిపించుచున్నవి.

అయిదవసైన్యంసేనలు పురోగమనం సాగిస్తూ పాసా అంజెలో నగరాన్ని ప్రవేశించినట్లు ప్రకటింపబడినది.

బర్మాలో మిత్రసేనల పురోగమనం

కాండి, ఆగస్టు 31: టిడ్డిం రోడులో 14 వ సైన్యంశత్రువులతో పోరాడుచు పురోగమనం సాగించుచున్న దనియు కొంత ప్రదేశాన్ని స్వాధీనపరచుకొనిన దనియు ఆగ్నేయ ఆసియాసైనిక కేంద్రమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది చిండ్విన్ నదిరంగంలో ఎట్టి మార్పులేదు. ఉత్తరబర్మాలో ఫిన్‌బాకు దక్షిణంగ గస్సీకశాలకు సంఘర్షణ జరిగినది. ఫిన్‌బాపనగరం వశమగుటవల్ల మోగాంగు మాండలే రోడు 26 మైళ్లు పొడుపుగల ప్రదేశం మిత్రసేనలస్వాధీనమునందున్నట్లు చెప్పవచ్చును.

వినూనచాదులు

నేటిదినం ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల శ్రేష్ఠాధరములపై దాడి సలుపవినూనాలు అధికంగా పంపబడలేదు మధ్య బర్మాలో రైలుమార్గములమీదను నదులపైని ప్రయాణ మెనర్చుచున్న కొన్ని శత్రు నావలమీదనుమాత్రమే బాంబులు వేయబడినవి. మంగళవారంనాడు మిత్రవిమానాలు మధ్య బర్మాలోని నూనెకేంద్రములపై బాంబులు వేసినవనియు, రంగూనుకు 110 మైళ్లు ఉత్తరంగా ఐరావతీ నదిమీద నున్న గిగ్‌బాంగ్వ ప్రాంతము నందలి నూనెగొట్టములు ధ్వంసమైనవనియు, నూరుఅడుగుల ఎత్తునకు మంటలు లేచినవనియు ప్రకటింపబడినది.

భారతరాజ్యాంగ నిర్ణయసంఘం

ఏర్పరచాలనిపార్లమెంటుకు మున్షీగారి సూచన

స్వదేశసంస్థానాలతో సహా, ఇండియాలోని అన్నవర్గముల ప్రతినిధులతోనూ, భారత రాజ్యాంగ నిర్ణయ సంఘాన్ని బ్రిటిషుపార్లమెంటువారు సాధ్యమైనంత త్వరలో ఏర్పరచవలెనని శ్రీ కె. యం. మున్షీగారు తమ 'సోషలిస్టు వీక్లీ' పత్రికలో వ్రాస్తున్నారు. 6 నెలలలోగా 1935 భారత ప్రభుత్వచట్టంలో మార్పులను సూచించేదుకు, భావి భారత రాజ్యాంగ పునాదిని సూచించేందుకు, పైనను ఇండియాలన్నిటి ఒడంబడిక ఏర్పరచేటందుకు ఈ సంఘ మేర్పడవలెనని మున్షీగారంటున్నారు.

మాస్కో, ఆగస్టు 31: ఉత్తరము నుండియు ఈశాన్యము నుండియు రుమేనియ ప్రధాన నగరమగు బుకారెస్టువైపున పురోగమనం సాగించుచున్న రష్యాసేనలు నేడు నగరంలోనికి ప్రవేశించినవని రష్యావైనిక కేంద్రమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

ప్లాసెటి నూనెగనులు

రష్యాసేనలు ప్లాసెటి నూనెగనుల ప్రాంతం చేరినట్లు నిన్నటిదినం ప్రకటింపబడినది. తిరోగమనం సాగించుటకుపూర్వం ఆయా ప్రాంతాలలో శత్రుసేనల కుపయోగపడగలవాటి నన్నిటి నిధ్వంసము చేయుట జర్మనుల యుద్ధతంత్రంలో ప్రధానమైన దగుటచే తదనుగుణ్యంగా, ప్లాసెటినుండి వెడలిపోవు జర్మనుసేనలు అచ్చటి నూనెగనులకు నిప్పంటించెదరని రష్యావారు తలచియుండిరి. అందుచే మంటలను చల్లార్చు దళములు రష్యా అగ్రసేనలతో పాటు ప్లాసెటి ప్రాంతము చేరుకొనినవి అంతేకాక అతి త్వరితగతిని రష్యనులు పురోగమనం సాగించి ప్లాసెటి చేరుటచే నూనెగనులధ్వంస మొనర్చుటకు జర్మనులకు తీవ్రవ్యవధి లేకపోయెనని, పెక్కు కేంద్రములు పెక్కుచెదరగ యుండె నని యవాటి నన్నిటిని రష్యనులు స్వాధీనపరచుకొనిరనియు రెడ్ స్టారు పత్రిక విలేఖరి తెలుపుచున్నాడు.

జర్మను ప్రతిఘటన అంతమొందినది

రుమేనియాలో జర్మనుల ప్రతిఘటన అంతమొందిన దని సైనిక నిపుణులు అభిప్రాయం తెలుపుచున్నారు. అచ్చటచ్చట చెదిరియున్న జర్మను సైనికుల జట్లను రష్యాసేనలు హతమార్చుచున్నవి. హతశేషులైన నాజీసేనలు రష్యనుల పురోగమనాన్ని ప్రతిఘటించు ప్రయత్నము మానుకొని, ఈ పురోగమనాన్ని అంత అల్పపరుప ప్రయత్నించుచున్నవి. కాని మహాప్రవాహమువలె వచ్చుచున్న చక్కని నిర్మాణముతో కూడిన రష్యాసేనల ఎదుట జర్మనుల ప్రయత్నాలు అణుమాత్రమైను ఫలించుటలేదు.

రష్యాసేనలు నల్ల సముద్రం రేవు నగరమగు కాన్స్టంజా నుండి దక్షిణంగాను పశ్చిమంగాను పురోగమనం సాగిస్తూ మెడిటిరేనియా, కార్పాతియన్ పర్వతశ్రేణి నగరాలను మరి పెక్కు జనావాసములను స్వాధీనపరచుకొనినట్లు ప్రకటింపబడినది.

వార్సా ప్రాంతం యుద్ధక్షేత్రం

వార్సాకు ఈశాన్యభాగమున్న ప్రాగా ప్రాంతంలో జర్మనులు తిరుగుదాడులు సలిపి, కాని రష్యనులు జర్మను సేనల నోడగొట్టి వార్సాకు ఉత్తరంగ 20 మైళ్ల దూరంలో లోంజ నగరాన్ని రోడు నందున్న రాడ్‌క్ మను అను నగరాన్ని స్వాధీనపరచుకొనిరి. రాడ్‌క్ మనుండి తూర్పు ప్రషియాకు ఒక రైలుమార్గమున్నది.

తూర్పు ప్రషియా

తూర్పుప్రషియా సరిహద్దులో సోవియటు సేనలు అన్నిసన్నాహములు గావించుకొని విజృంభించుటకై సిద్ధముగనున్నవి.

4-వ పేజీ చూడుడు



బెల్జియంసరిహద్దు కనుచూపుమేరలో మిత్రసేన

అమీన్స్‌లో బ్రిటిష్ కవచదళాలప్రవేశం

ఉత్తరఫ్రాన్సులో జర్మన్‌సేనలకు ఘోరపరాజయం

లండన్, ఆగస్టు 31: అమెరికన్ సేనలు మ్యూస్‌నదినిదాటి ఛార్లివిల్లీ అనే పట్టణంపైకి విజృంభిస్తున్నవనీ, ఈ అమెరికన్ సేనలకు, బెల్జియం సరిహద్దుకు మధ్యదూరం పదిమైళ్లుమాత్రమేననీ ఆయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. ఈ సైనికదళాలు సిడాన్ పట్టణ పరిసరాలలోకి చేరి, అర్డెనీస్ అడవిదిశగా పురోగమిస్తున్నవి.

జర్మనుల సైనికశ్రేణి సంపూర్తిగా విచ్ఛిన్నమైందనీ, బెల్జియం దిశగా జరుగుతున్న యుద్ధంలో శత్రుసేనలకు పరాజయ ప్రమాదం సంప్రాప్తమైందనీ అమెరికన్ ప్రథమసైన్యంలోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఎంత విజృంభించి పురోగమిస్తున్నప్పటికీ, అమెరికను లు శత్రుసేనలను కలుసుకోనైనా లేకపోతున్నారంటే ఇక్కడ జర్మనులు ఏవిధంగా పలాయనం సాగిస్తున్నారో ఊహించవచ్చు.

"ఇక్కడ జరుగుతున్నది యుద్ధం కాదు. శత్రుసేనలను వెంటబడి విధ్వంసం లేకుండా తరిమివేయడమే," అని ఒక మిత్ర మిలిటరీ అధికారి తెలియజేస్తున్నాడు.

బెల్జియం సరిహద్దున బ్రిటిష్, అమెరికను కవచదళాలు దాదాపు కనుచూపుమేరలోకి చేరినవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతం సాగుతున్న మిత్రపురోగమన వేగాన్ని బట్టి చూసినట్లయితే, బెల్జియం, హాలెండు మొదలైన రాజ్యాలకు దాస్య విముక్తి త్వరలో చేకూరనున్నదనే చెప్పవచ్చు.

జనరల్ పాటన్

జర్మనులు పారిపోతున్నారు

జర్మనులు సైనికశ్రేణి సంపూర్తిగా విచ్ఛిన్నమైందనీ, బెల్జియం దిశగా జరుగుతున్న యుద్ధంలో శత్రుసేనలకు పరాజయ ప్రమాదం సంప్రాప్తమైందనీ అమెరికన్ ప్రథమసైన్యంలోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఎంత విజృంభించి పురోగమిస్తున్నప్పటికీ, అమెరికను లు శత్రుసేనలను కలుసుకోనైనా లేకపోతున్నారంటే ఇక్కడ జర్మనులు ఏవిధంగా పలాయనం సాగిస్తున్నారో ఊహించవచ్చు.

"ఇక్కడ జరుగుతున్నది యుద్ధం కాదు. శత్రుసేనలను వెంటబడి విధ్వంసం లేకుండా తరిమివేయడమే," అని ఒక మిత్ర మిలిటరీ అధికారి తెలియజేస్తున్నాడు.

బెల్జియం సరిహద్దున బ్రిటిష్, అమెరికను కవచదళాలు దాదాపు కనుచూపుమేరలోకి చేరినవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుతం సాగుతున్న మిత్రపురోగమన వేగాన్ని బట్టి చూసినట్లయితే, బెల్జియం, హాలెండు మొదలైన రాజ్యాలకు దాస్య విముక్తి త్వరలో చేకూరనున్నదనే చెప్పవచ్చు.

రోయెన్ పతనం

కెనడియన్ సేనలు రోయెన్ నగరాన్ని వశపరచుకున్నవనీ, నగరానికి పశ్చిమంగా సీన్ నదిని దాటినవని కాడిబెక్ లిల్లిబాన్ పట్టణాల మధ్యవున్న ప్రాంతమంతా ఈ సేనలకు వశపడిందనీ 'సుప్రీమ్' కార్యాలయ అధికార ప్రకటన తెలుపుతున్నది. కెనడియను దళాలు ఆగ్నేయదిశనుంచి రోయెన్‌లో 31-వ తేదీ ఉదయం ప్రవేశించినవి.

అమీన్ మిత్రవశం

రాత్రి అంతా విజృంభించి పోరాడిన బ్రిటిషు కవచదళాలు అమీన్స్ పట్టణంలో ప్రవేశించినవి. ఇది మిత్రసేనలకు వశపడింది. అమీన్స్, అబ్బివిల్లీ పట్టణానికి 40 మైళ్లలో వున్నది. సోమనదిపై మిత్రసేనలు ఏర్పాటుచేసుకున్న బ్రిడ్జిహెడ్ కోర్బీ పరిసరాలవరకు విస్తరించింది. బ్రెస్ట్ రేవుకు దక్షిణంగా వున్న బెలన్ ద్వీపకల్పంనుంచి జర్మనులు ఖాళీచేశారనీ, కొంచెగ్గిపైకి అదనిసుండా మిత్రసేనలు పురోగమిస్తున్నారనీ కూడా అధికారప్రకటన.

జర్మనీపై విజృంభణ

జర్మనీసరిహద్దుకు 83 మైళ్ల దూరంలో వున్న సెయింట్ డిజీర్‌లో అమెరికన్ సేనలు ప్రవేశించినవి. విశాలరంగంలో జనరల్ పాటన్ సేనలు జర్మనీ సరిహద్దుపైకీ, మాజినో దుర్గశ్రేణిపైకీ పెద్దపెట్టున విజృంభిస్తున్నవి.

జర్మనీకి 70 మైళ్లలో

జర్మన్ సప్తమ సైన్యం ఇప్పటికి రెండుసార్లు చక్రబంధంలో చిక్కుబడి చచ్చిపోయిందిపోగా, మిగత భాగాలకు బెల్జియంద్వారా పలాయనం సాగించడం తప్ప గత్యంతరంలేదని మిత్రమిలిటరీ ఉద్యోగి తెలియజేస్తున్నాడు. జనరల్ పాటన్ కవచదళాలలో అగ్రభాగాలు జర్మనీసరిహద్దుకుసీజ్ ఫ్రీడ్ శ్రేణికీప్రస్తుతం దాదాపు 70మైళ్లదూరంలోకి చేరుకొనిన.

2 వ పేజీ చూడుడు

గాంధీకుటీరంపద్ద పికెటింగ్

వార్ధా, సెప్టెంబరు 1: అఖిలభారత పాకిస్థాను ప్రతికూల ఫ్రంటు, సెక్రెటరీ ఎస్. ఉ. ఖాదీగారు, మరికొంతమంది వాలంటీర్లు రేపని, గాంధీగారిని చిన్నాను చూడవద్దని, లేక రేపిటి రాజగోపాలాచారి ప్రతిపాదనలకు గాంధీజీ చేసిన అభిప్రాయాన్ని ఉపసంహరించుకోమని కోరుచూ పికెటింగుచేసిరి. యీ బృందము పోస్టర్లను పట్టుకొని, పాకిస్థాను ప్రతిపాదనాలను చేసిరి.

ద. ఫ్రాన్సులో నాజీ పలాయనం

స్విస్ సరిహద్దుకు 6 మైళ్లలో యుద్ధం

లండన్, ఆగస్టు 31: దక్షిణఫ్రాన్సులో జర్మనులు పోరాడుదామనే ఇచ్ఛనే కనబరచడంలేదనీ రోన్ లోయద్వారా వెనకచూపన్న మాటలేకుండా పలాయనం చిత్తగిస్తున్నారనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు. ఇక్కడకూడా యుద్ధంలో జర్మనులకు పరాజయం సర్వనాశన ప్రమాదం ఎదుర్కొంటున్నది.

దక్షిణఫ్రాన్సులో మిత్రసేనలు దిగి ఇప్పటికి 16 రోజులైంది ఈ 16 రోజులలో 50,000 మంది జర్మనులకన్నపైగా ఖైదీలగా చిక్కివుంటారు; ఇంకా వశపడుతున్నారు. అమెరికన్ సేనలు సైన్ను పట్టుకుని, ఇటలీ సరిహద్దుకు 15 మైళ్లలోకి చేరినవి. పలాయన మార్గాలను భద్రంగా వుంచుకోవడం ఎలాగా అన్న సమస్య జర్మనులను వేధిస్తున్నది. వెనకవైపున ఫ్రెంచి గెరిల్లాదళాల సర్వాలు జర్మనులకు మరీ చిరాకు కలిగిస్తున్నవి.

రోన్ లోయలోని వాలెన్స్ నగరం అమెరికనులకు వశపడింది. అమెరికన్ సప్తమసైన్య పశ్చిమ పార్శ్వంలో ఫ్రెంచి సేనలు మాంట్లిమార్‌కు వైఋతిగా 25 మైళ్లలో వున్న లాన్జెరోను చేరినవి. రోన్ లోయలో మిత్రసేనల పొత్తిళ్లు ఎక్కువైందని జర్మన్ ప్రకటన అంగీకరిస్తున్నది.

బార్టియో, చాంబెరీ, యోన్నీ పట్టణాలను ఫ్రెంచివారు విడిపించారు లాన్జెరోన్ పట్టణం మాంటెలిమార్‌కు పశ్చిమంగా వున్నది.

స్విస్ సరిహద్దులో

ఆగ్నేయ ఫ్రాన్సులో జరుగుతున్న యుద్ధం స్విస్‌సరిహద్దుకు ఆరుమైళ్లవరకు విస్తరించిందని జ్యూరిక్ వార్త. ప్రస్తుతం మార్సీలార్స్ అనేచోట యుద్ధం సాగుతున్నది. మార్సల్ పెటాన్, లవాల్ ఈ ఇద్దరినీ జర్మనులు ఈ పట్టణంలోనే ఖైదీలుగా వుంచారనీ, ఫ్రెంచి సేనలు దీన్ని చుట్టుముట్టుతోతున్నవనీ కూడా తెలుస్తున్నది.

బల్గేరియా టర్కీ రాకపోకల నిలుపుదల

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 31: బల్గేరియా, టర్కీ రాకపోకలను బల్గేరియా నిలిపివేసినది.

బల్గేరియాకు మిత్రుల షరతులు

కైరో, ఆగస్టు 31: బల్గేరియా సంధి రాయబార ప్రతినిధులకు మిత్రరాజ్యములు తమ షరతులను ఇచ్చెదరనియు, అంతేకాని రాయబారములు అనునవి జరుగవనీ అధికారికత్వా ప్రకటన జరిగినది.

బల్గేరియాలో యుద్ధరామ ఒడంబడికపై సంతకాలు ఈ రాయబార ప్రతినిధి సంఘముతో జరుగదని నేటిరాత్రి రేడియో ప్రకటించినది. ఈ బల్గేరియా ప్రతినిధులను మిత్రరాజ్యములవారు శత్రుదేశప్రతినిధులుగా గాక వేరుగుణముగా ఎంచరని ఇక్కడి రాజకీయవర్గములవారనుచున్నారు.

బాల్కన్ రాజ్యాల రాజీయత్నం

రుమేనియా సంధిరాయబార ప్రతినిధులు

మాస్కోలో సంప్రతింపులు

లండను, ఆగస్టు 30: రుమేనియా సంధి రాయబారప్రతినిధులు మాస్కో చేరినట్లు నేటిరాత్రి మాస్కోరేడియో ప్రకటించినది ప్రిన్సిటర్కీ, పాట్రస్కానూ మొదలైనవారు ఈ ప్రతినిధులలో నున్నారు.

మాలటావుతో చర్చలు

రుమేనియా రాజధాని అయిన బుఖారెస్టు నగరమున సోవియటు సేనల విజయప్రవేశమునకుగుర్తుగా మాస్కోలో ఏర్పాటు చేసిన శతఘ్నుల గర్జనల సందడిసమయమున రుమేనియా సంధి రాయబార ప్రతినిధులను రష్యా విదేశాంగమంత్రి మాలటావుగారు సంభాషణకు పిలిచిరి. ఈ సంభాషణలు 50 నిమిషముల కాలము జరిగెను.

త్రిరుమేనియా అస్త్రసన్యాసము చేయుటకు అట్టేకాలము పట్టదు. బాల్కనులో హిట్లరును సోవియటు సేనలు శీఘ్రముగ తరిమివేయగలవు రాయిటర్.

ఫిన్లాండు సూచనకు రష్యా జబాబు

ఫిన్లాండుకు అంగీకారమవలేదు

స్టాక్‌హోమ్, ఆగస్టు 31: ఈమధ్య కొత్తగా ఫిన్లాండుచేసిన సంధి సూచనకు రష్యా పంపిన జవాబు ఫిన్లాండుకు అంగీకారము కాలేదని నమ్మదగినవారొకరు చెప్పిరి. అయినప్పటికీ కూడా పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయని వచ్చేవారానికి దాదాపు తేలిపోవచ్చునని ఈయన అభిప్రాయం. ఇక్కడ చాలా మంది అదే అభిప్రాయంతో ఉన్నారు.

ఫిన్లాండు జర్మనీమోస్తరుగా దేశమునంతా యుద్ధనిర్వహణకు యేర్పాటు చేస్తున్నట్లు స్టాక్‌హోమ్ పత్రిక మార్గెన్‌టిడ్నింజన్ హెలిసిన్కి విలేఖరి వ్రాస్తున్నాడు. వ్యవసాయం పనిలో ఉన్న 15 నుండి 54 ఏళ్ల వయస్కులందరూ ప్రభుత్వ పారిశ్రామిక బోర్డులో రిజిస్టరు చేసికొనవలెను. వాణిజ్య సంబంధమైన విద్యను నేర్చుకొనే వారందరూ ప్రభుత్వానుమతిలేనిదే విద్యను సాగించకూడదు అనేక వార్తాపత్రికలు ఇతర పత్రికలలో కలిపివేయబడగా, ప్రకటన నిలిపివేయగా ఆగిపోయినవి కొన్ని సుకౌణములను కూడా రూపుమాపివేయుటకలదని ప్రభుత్వము ఆలోచించుచున్నది. ఇంత ప్రయత్నము చేస్తున్నప్పటికీ కూడా సంధికి ఆలోచనచేస్తూనే ఉన్నారు.

(రాయిటర్)

వాన్‌క్లూగ్ మరణము?

స్టాక్‌హోం, ఆగస్టు 30: స్టాక్‌హోంలో నున్న రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—బెర్లిను నుండి స్టాక్‌హోంకు వచ్చిన ఒక నమ్మకమైన దూత యివాళరాత్రి నాకు చెప్పిందాన్ని బట్టి, ఫ్రాంసురంగంలో నున్న జర్మను సర్వసేనాని వాన్‌క్లూగ్ మరణించుటకైనాడని నిర్ధారణమైనది వాన్‌క్లూగ్ పదవీభ్రష్టుడైన కొద్దిసేపటికే మరణించాడని, కాని అతను చంపబడ్డాడో లేక, కాలం నుండి చచ్చిపోయాడో నాకు తెలియదని ఆదూత చెప్పెను (వీరి జర్మరభ్ గురించిన వార్త ఇదివరకే ఆంధ్రపత్రిక ప్రకటించింది.

శాంతికై జర్మనీవాంఛ

చర్చిల్-రూజ్‌వెల్ట్ సమావేశంలో చర్చ

అనధికారవర్గాలవారి విశ్వాసం

న్యూయార్కు, ఆగస్టు 31: చర్చిలు రూజ్‌వెల్టుల సమావేశాన్యకర యిప్పుడు ఏర్పడిదని అనధికారవర్గాలవారు నమ్మేస్తున్నారు. యీ సమావేశం కెనడా గడ్డపైనే జరుగుతుంది. యీ సమావేశపు ప్రధాన చర్చనీయాంశము జపాను పై యుద్ధాన్ని గురించేనని ఊహింపబడుచున్నది. శాంతికై జర్మనీ వాంఛను గురించి కూడా చర్చజరగవచ్చును.

'డెయిలీ టెలిగ్రాఫ్' రాజకీయ విలేఖరి వ్యాఖ్య

లండను, ఆగస్టు 28: చర్చిలో రూజ్‌వెల్ట్ సమావేశమునందు ఈ కీలకాలంలోపున జపాన్‌పై పెద్ద పెట్టున దండయాత్రను ప్రారంభించుటను గూర్చి చర్చ జరుగవచ్చునని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

గత మూడు సంవత్సరములలోనూ వీరిరువురూ ఏడుపర్యాయములు కలుసుకొనినారు. అమెరికా యుద్ధములోకి దిగక పూర్వం ఒక్కదఫాయే వీరు సమావేశం అయినారు.

వీరిరువురి కడపటి సమావేశము జరిగి 8 నూనములు పైనైనవి. చర్చిల్ రూజ్‌వెల్ట్ మీటింగు లేకుండా ఇంతకాలము ఎప్పుడూ జరుగలేదు.

జర్మను ఆక్రమణ, శాంతిలవన యూరప్‌లో ఏర్పడు సమస్యలు మొదలగు విషయములనుగురించి ముందుగనే ఆలోచింపవలసిన అవసరమున్నది. ఇలాంటి సమస్యలకు చర్చిలో, రూజ్‌వెల్ట్ సంప్రదింపులందు స్థానముండినను, ముఖ్యముగ దూరప్రాచ్యమున మూడురంగములలోనూ, యుద్ధమును తీవ్రతరమొనర్చు విషయము ప్రధానముగ నుండవచ్చును. గత మాసం అమెరికా అధ్యక్షులు దూరప్రాచ్యరంగమంతయు పరిశీలించివచ్చియుండిరి. అమెరికా నౌకాదళము, జపాన్ నౌకాదళమునకు రెట్టింపు బలం కలిగివున్నది. జర్మనీ లొంగిపోయిన వెంటనే బ్రిటను దూరప్రాచ్య నౌకాదళం ఎక్కువచేయబడును. ప్రస్తుతము యూరపు యుద్ధములో పాల్గొనుచుండిన సైనిక దళములన్నింటిని దూరప్రాచ్యరంగమునకు పంపవచ్చును అనే విషయం ప్రధానంగ చర్చించబడును.

హంగరీసంధికోరినట్లు టర్కీలో వదంతులు

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 31: హంగరీ సంధిని కోరుతూ మిత్రరాజ్యముల నడిగినట్లు, ఇక్కడ నమ్మకమైన హంగరీ వర్గములవారికి తెలియవచ్చినది.

అంతర్యుద్ధము

లండను, ఆగస్టు 30: బుడాపెస్టులో సైనిక సంబంధమైన దుర్నీతిమిత్రులు దుర్నీతనములు కనుపడుచున్నవి. దేశంలో ఏకీకరణమైనా అంతర్యుద్ధముప్రారంభం కావచ్చు. నాజీల కీలుబొమ్మ ప్రభుత్వమును తొలగించి అడ్మిరలు హోర్తీ పచ్చి సైనిక నియంతృత్వాన్ని ఏర్పరచెను. ట్రాన్సిల్వేనియాలో రష్యను పారట్రూప్సు దిగివారన్నసంగతి వినగానే అపజయం తన్నుకున్న భావము వారిని ఆవరించినది.

బల్గేరియాకు మిత్రుల షరతులు

కైరో, ఆగస్టు 31: బల్గేరియా సంధి రాయబార ప్రతినిధులకు మిత్రరాజ్యములు తమ షరతులను ఇచ్చెదరనియు, అంతేకాని రాయబారములు అనునవి జరుగవనీ అధికారికత్వా ప్రకటన జరిగినది.

బల్గేరియాలో యుద్ధరామ ఒడంబడికపై సంతకాలు ఈ రాయబార ప్రతినిధి సంఘముతో జరుగదని నేటిరాత్రి రేడియో ప్రకటించినది. ఈ బల్గేరియా ప్రతినిధులను మిత్రరాజ్యములవారు శత్రుదేశప్రతినిధులుగా గాక వేరుగుణముగా ఎంచరని ఇక్కడి రాజకీయవర్గములవారనుచున్నారు.



తిరుచినాపల్లి కెనిరత్న ఇనుపంజె వర్కుస్.
ప్యాక్టరి
మధురరోడు
తిరుచినాపల్లి
కార్యాలయము
129.పెద్దబజారు
తిరుచినాపల్లి.
సెంట్రల్ క్వాలిటి వజ్రములు
అన్నిసూళ్లలో పరాయి వ్యాపారులవద్ద దొరకును
N.ఆదినారాయణ శెట్టి
N.రంగనాథ నాయకు

బహుమానము రు 100 లు

అనంతపురంజిల్లా ఉరవకొండ గ్రామవాసియగు జి. నరసింహులు అను యువకుడు సుమారు రెండు నెలలుగా అగుపడలేదు. ఎవరైనను గుర్తించి మాకు తెలిపినచో మూడు రూపాయల బహుమతి యివ్వగలము.

గుర్తులు: నల్లగా, లావుగా, పొట్టికపు మచ్చలు కలిగియుండును. సుమారు 5½ అడుగుల ఎత్తు. వయస్సు 25 సం॥ లుండును.

గాజుల సిద్దప్ప, ఉరవకొండ.

కావలెను

పశ్చిమ గోదావరి ముఖ్యమయిన పట్టణములలో మా 'జేకే మంత్లీ' అగ్రిపేస్టులు అమ్ముటకు సజీవ ఏజంట్లు కావలెను.
Agents:-RATNAM BROTHERS, Narsapur, West Godavari District.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ధనియాల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రాయిస్ పాపులకు 1944 సెప్టెంబరు మొదలు నవంబరు వరకు ధనియాలు సప్లయిచేయుటకు దగిన సంతకము చేసినవారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. కావలసిన మొత్తము ధనియాలు సుమారు 4500 యింపీరియల్ మణుగులు సదరు మొత్తముపైన తెలిపిన మూడు మాసములలో మాసము 1-కి 1500 యింపీరియల్ మణుగులు వంతున సమానముగా సప్లయి చేయవలెను.

3. గుంటూరు సివిల్ డిస్ట్రిక్టు నుండి మాత్రమే ధనియాలు సప్లయిచేయబడి దిగుట తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీసంవత్సరము పండినవి కావలెను. మంచి వాసన కలిగి వుండవలెను. వాటిలో పుల్లలు, కలితీలు, రాళ్లు పగ్గాలు వుండగూడదు. ధనియాలుకంటె యితరపదార్థము తూకములో ½%కంటె యెక్కువ వుండగూడదు.

(b) అవి బాగా ఎండబెట్టవలెను. వాటిని తరువాత మట్టమధ్యాహ్నపు ఎండలో 4 గంటలు యెండబెట్టినపుడు తూకములో యేమాత్రం తగ్గకూడదు.

(c) పుచ్చిపోయినవిగాని చెడిపోయినవిగాని వుండగూడదు. అట్టి నాశిధాన్యము తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(d) మెత్తగాను, ముక్కిగాను, బూజుపట్టినవిగాను వుండగూడదు.

(e) నింబ నింబుగా వుండవలెను. క్రొత్త దనము కలిగిన రంగులో వుండవలెను. పగిలిన గింజలు తూకములో 2% కంటె ఎక్కువ వుండగూడదు.

(f) ఒక మద్రాసుపడికి తూకము 1 ఫౌ॥ 6 ఔ॥లు.

4. రైల్వే స్టాకు డిపో (రాయపురం, కెజవాడ, బెజ్జవాడ)కు ఎఫ్. ఓ. ఆర్. గా ఒక్కొక నిశ్చరం యింపీరియల్ మణుగుకు, అమ్ముకము పన్ను, గోనెల ఖరీదు చేర్చి, మూడు నెలలకున్ను, ఒకేరేటు తెలియపరచవలెను.

5. సప్లయిచేయబడు ధనియాల మచ్చు 1 పౌ॥ నకు తక్కువకాకుండ, రెండరు గుగింపు తేదీకి ముందుగా దిగుట సంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను. 1944 సెప్టెంబరు 8 తేదీన పరులు 12 గం॥ లకు టెండరు మూసివేయబడును.

6. మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ స్టోర్స్ అండ్ క్యాపిటల్ కంట్రాక్టు మొత్తము రు 250/-లు కెక్కువ సదరు టెండరు రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ రసీదును సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

7. 1944 సెప్టెంబరు 9 తేదీన టెండర్లు తెరవబడును. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టుకు సక్రమముగా సంతకాలు చేర్చుటకు గాను రు 1000/-లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. వీటికి వడ్డీలేదు.

8. ఒక్కటి కంటె ఎక్కువ టెండరుగాని మరియు టెండరుగాని ఆలస్యపడి వచ్చిన బాధ్యత దిగుట సంతకము చేసినవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras 29 8-44 } Food Controller, M. & S. M. Railway.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద శు॥ పూర్ణిమ
1944 సం॥ సెప్టెంబరు 2 శనివారం
శ పూ తె 8-4 ధ ప 10-7 వర్జ్యం సా 4 50 మొ 6-20 కు.
బ॥ ప్రథమ సెప్టెంబరు 3 ఆదివారం
ఆ॥ ప్ర రా 12-35 శతి ప 8-32 పూ॥ 6-58 వర్జ్యం ప 2-29 మొ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద శు॥ పూర్ణిమ
శనివారము

గ్రంథాలయ మహాసభ

25-వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ ఆగస్టుమాసం కడపటి వారం నరంగలుజిల్లా ఇల్లిందల పాడు గ్రామంలో జయప్రదంగా జరిగింది. ఇరవైనాలుగు తూరు లీమహాసభ ఆంధ్రదేశంలో సమావేశమై, మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం తెలంగాణాప్రాంతంలో జరగటం విశేషమని చెప్పవచ్చు. ఆర్థిక, రాజకీయ సమస్యలు వేరైనప్పటికీ, సాంఘిక, వైజ్ఞానిక విషయాలు చెన్నరాష్ట్రంలో వుండే ఆంధ్రులకుగాని, నిజాం రాష్ట్రాంధ్రులకుగాని రమారమి తుల్యమైనవే. కాబట్టి, 25 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను నిజాంరాష్ట్రంలో జరిపి, తద్వారా వుభయులకూ గల అవినాభావ సంబంధాన్ని బలపరిచినందుకు మహాసభ సమావేశ కర్తలను అభినందిస్తున్నాము. సాధ్యమైనంతవరకు సాంఘిక, వైజ్ఞానిక, సారస్వతాది సమస్త విషయాల్లోనూ ఇకముందు కూడా స్వరాష్ట్రంలోని ఆంధ్రులూ, రాష్ట్రేతరులూ కలిసికట్టుగా పనిచేయడం అత్యంత అభిలషణీయం.

గ్రంథాలయోద్యమంలో బహుకాలం కృషిచేసి, పండువారిన ప్రముఖులనేకులు తమ అనుభవాలనూ, అమూల్యమైన తమ సలహాలను మహాసభలో నివేదించారు. గ్రంథాలయోద్యమానికీ, నిరక్షరతా నిర్మూలనానికీ, వయోజన విద్యావ్యాప్తికీ, విజ్ఞానాభివృద్ధికీ సంబంధించిన అనేక ముఖ్య సమస్యలను గురించి మహాసభవారు తీర్మానించారు. మద్రాసు, నిజాంప్రభుత్వాలవారే గాక, మద్రాసు, ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులున్నూ, స్థానిక స్వపరిపాలనా సంఘపాలకులున్నూ, గ్రంథాలయ నిర్వాహకులున్నూ, గమనించవలసిన ప్రధానాంశాలు ఏటిలో అనేకం వున్నవి. గ్రంథాలయ శాస్త్రానికి సంబంధించిన డిప్లొమా కోర్సును దేశభాషలలో ఏర్పాటు చేయవలసిందనీ, బోధనాధ్యాపన పాఠశాలల పాఠ్య ప్రణాళికలో గ్రంథాలయ నిర్వహణ శాస్త్రం కూడా బోధించే ఏర్పాటు చేయవలసిందనీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం వారూ, విశ్వవిద్యాలయాలూ అమలు జరిపినట్లయితే గ్రంథాలయోద్యమవ్యాప్తికేగాక, గ్రంథాలయాల నిపుణనిర్వహణకు కలిగిన తోడ్పడిన వారవుతారు.

అధునికయుగంలో నాగరిక దేశాలలో అంతటా గ్రంథాలయ నిర్వహణం ఒక ప్రత్యేక శాస్త్రంగా నడపబడుతూవున్నది. చేతి కందిన పుస్తకాల పన్నిటినీ పీరు వారి లోపల చేర్చడంతోనూ, ఇచ్చిన పుస్తకాలను అడిగి పుచ్చుకోటంతోనూ గ్రంథాలయోద్యోగి పని ముగియదు. గ్రంథంయొక్క ప్రయోజనాన్నీ, పాఠకుని యొక్క అవసరం, అభిరుచి, విద్యాప్రమాణం మొదలైనవాటినీ కనిపెట్టవలసినవారి పనికి నియోగించబడాలి. గ్రంథ వర్గీకరణం, గ్రంథ నిర్ణయం మొదలైన విషయాల్లో నైపుణ్యం కలిగివుండాలి. ఇట్టి ప్రవీణులను తయారు చెయ్యటానికి ప్రత్యేకశిక్షణ అవసరం. ఈ శిక్షణను విశ్వవిద్యాలయాలు వారే చేపట్టు చేయడమే సముచితం.

ఒక్క బోర్డు తప్ప, హిందూదేశంలో తక్కిన రాష్ట్రాల్లో కల్లా గ్రంథాలయోద్యమంలో ఆంధ్రదేశం ముందడుగు వేయడం హర్షించదగిందే. కాని, ముప్పదేండ్లు పైబడి ప్రజాసేవకు లనేకులీ విషయమై పరిశ్రమిస్తున్నప్పటికీ, కృషికి తగినంత ఫలితం సమకూరలేదు. అధికారేతరు లెంత పాటుబడినా, ప్రభుత్వం వారి యుద్యమాన్ని వలసినంతగా ప్రోత్సహించక పోవటమే ఇందుకు ముఖ్యకారణం. ఆంధ్రదేశానికి ఇంతవరకు ఆదర్శప్రాయమైన, ఒక చక్కని కేంద్రగ్రంథాలయం లేకపోవటం గొప్ప లోటు. హైద్రాబాదు పరిస్థితు లింతకంటె మరీ అధ్వాన్నం. నిజాం ప్రభుత్వాధికారు లికమీదటనైనా వైముఖ్యాన్ని వదలి, తమ రాష్ట్రంలో అధిక సంఖ్యాకులైన ఆంధ్రుల మాతృభాషాభివృద్ధికి దోహదం కలగజేస్తారని ఆశిస్తున్నాము. గ్రామోద్ధరణ కార్యాలలోనూ, ముఖ్యంగా వయోజన విద్యావ్యాపనలోనూ గ్రంథాలయ సంఘం వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రభుత్వంవారూ, స్థానిక సంస్థలూ వీరికి సాయపడి దేశంలో నుంచి నిరక్షరాస్యతను తొలగించటానికి ప్రయత్నించదగును.

హైద్రాబాదు, మద్రాసు రేడియో స్టేషనులలో తెలుగు కార్యక్రమాలలో గ్రంథాలయ, వయోజన విద్యాసంబంధమైన కార్యక్రమాలు విరివిగా వుండవలెనని మహాసభవారు కోరినారు. మద్రాసు రేడియో వారు గ్రామీణుల కార్యక్రమాల పేరిట తెలుగులో నిత్యం ఏదో కొంత కాలక్షేపం జరుపుతున్నారు. కాని, హైద్రాబాదు రేడియో వారు తెలుగుభాషపట్ల ప్రదర్శిస్తున్న లక్ష్యం మిక్కిలి శోచనీయం. తమరాష్ట్రంలోని 60 లక్షల ఆంధ్రుల ఆశయాలను నిజాం ప్రభుత్వంవారు మన్నించి, వారి భక్తివిశ్వాసాలను చూరగొనవలెనని కోరుతున్నాము.

రప్యాయుద్ధం

1 వ పేజీ తరువాయి

జర్మనులు జర్మనిపై దండయాత్రను నిరోధించుటకు ప్రత్యేకంగ సిద్ధపరుపబడిన ఒక డివిజను తూర్పు ప్రష్యాకు పంపియున్నారు.

హంగేరి సరిహద్దులపై యుద్ధము

ట్రాన్సిల్వేనియా అస్సియపు సరిహద్దుల వద్ద సోవియటు సేనలు ముందుకు నడువ ప్రయత్నించినవనియు కాని హంగేరి సేనల ప్రతిఘటనవల్ల రుమేనియా సేనల ప్రయత్నం ఫలించలేదనియు ఒక జర్మను వార్తా సంఘం ప్రకటించుచున్నది.

బల్గేరియా సరిహద్దును రష్యన్ సేనలు

మాస్కో, ఆగస్టు 31: డాన్యూబు కు దక్షిణంగా ఉన్న దక్షిణపుబులోలో బల్గేరియా తనకు తానే వీర్పగా యున్న ఇరిహద్దును రష్యన్ సేనలు చేరుకుంటున్నవి. ట్రాన్సిల్వేనియాలో ప్రవేశించటానికి పద్దన్నున రష్యన్ సైన్యములు సాగిపోవుచున్నవి. హంగరీకూడా, రుమేనియా వలె సంధిమార్గ మవలంబించి యుద్ధం నుండి తప్పుకోవలసనే ప్రయత్నం ఉద్దేశించు. కాని హంగరీలోని పరిస్థితులకు ఎక్కువగా అంత సులభముగా పని కుదరదనే వార్తలు. రాయిటర్

స్టర్లింగు నిలవలు

న్యాయమైన పరిష్కారం జరగవచ్చు

ఎ. డి. ష్రాఫ్ గారి ఆశ

బొంబాయి, ఆగస్టు 31: బ్రెటన్ వుడ్స్ సభకు వచ్చిన భారతీయ ప్రతినిధి వర్గంలో అవధికార సభ్యుడుగా వచ్చిన ఎ. డి. శ్రాఫ్ గారు ఇక్కడ పత్రికా గవయితలు సంఘంవారు సమావేశమైన ఒక సభలో మాట్లాడుతూ, అమెరికా సంయుక్త రాజ్యంతో పరిష్కారాన్ని గడించే విషయంలో గనక తాము నెగ్గినట్లయితే స్టర్లింగు నిలవల సమస్యకు తప్పకుండా ఒక న్యాయమైన పరిష్కారం కుదురుకుందని తాను నమ్ముతున్నట్లు చెప్పిరి. "ఈ సమస్య గనక సత్యమైన పరిష్కారానికి రాకనే పోతే ఇక భారతదేశం జనవరి ఇత్యాగులవంటి తనకు ప్రత్యేకంగా మిగాసిగా నున్న వస్తువులను దాలర్ల రూపంలో తప్ప మరే రూపంలోగూడ వదలుకొనటకు సనేమిరా సమ్మతింపనట్టి పరిస్థితి యేర్పడుతుంది." అని కూడా ఆయన చెప్పెను.

యుద్ధకాలపు నిలవల సమస్యను అంతర్జాతీయద్రవ్యనిధి ఆవరణలోకి తేవడమూ, ఆర్థికాభివృద్ధి ప్రకారంగా ఇండియాకు సరియైన భాగం లభించేటట్టు మార్చడమూ, అంతర్జాతీయ ద్రవ్యనిధి తాలూకు కార్యనిర్వాహక సంఘంలో ఉన్న అయిదు శాశ్వత స్థానాల్లోనూ ఒక స్థానం దానికి తప్పకుండా లభించేటట్టి ఒక భాగం దాని కిప్పించడమూ — ఈ రెండు ముఖ్య విషయాలపైన అంతర్జాతీయ ఆర్థిక సభలో భారత ప్రతినిధి వర్గంవారు కేంద్రీకరించి పాటుపడేరని కూడా ఆయన తెలిపెను.

తరువాత ఇతర ప్రతినిధివర్గాలవారి వైఖరినిగురించి ముచ్చటిస్తూ శ్రీయుతులు సభకు వచ్చిన భారతీయ ప్రతినిధి వర్గంలో అవధికార సభ్యుడుగా వచ్చిన ఎ. డి. శ్రాఫ్ గారు ఇక్కడ పత్రికా గవయితల సంఘంవారు సమావేశమైన ఒక సభలో మాట్లాడుతూ, అమెరికా సంయుక్త రాజ్యంతో పరిష్కారాన్ని గడించే విషయంలో గనక తాము నెగ్గినట్లయితే స్టర్లింగు నిలవల సమస్యకు తప్పకుండా ఒక న్యాయమైన పరిష్కారం కుదురుకుందని తాను నమ్ముతున్నట్లు చెప్పిరి. "ఈ సమస్య గనక సత్యమైన పరిష్కారానికి రాకనే పోతే ఇక భారతదేశం జనవరి ఇత్యాగులవంటి తనకు ప్రత్యేకంగా మిగాసిగా నున్న వస్తువులను దాలర్ల రూపంలో తప్ప మరే రూపంలోగూడ వదలుకొనటకు సనేమిరా సమ్మతింపనట్టి పరిస్థితి యేర్పడుతుంది." అని కూడా ఆయన చెప్పెను.

యుద్ధకాలపు నిలవల సమస్యను అంతర్జాతీయద్రవ్యనిధి ఆవరణలోకి తేవడమూ, ఆర్థికాభివృద్ధి ప్రకారంగా ఇండియాకు సరియైన భాగం లభించేటట్టు మార్చడమూ, అంతర్జాతీయ ద్రవ్యనిధి తాలూకు కార్యనిర్వాహక సంఘంలో ఉన్న అయిదు శాశ్వత స్థానాల్లోనూ ఒక స్థానం దానికి తప్పకుండా లభించేటట్టి ఒక భాగం దాని కిప్పించడమూ — ఈ రెండు ముఖ్య విషయాలపైన అంతర్జాతీయ ఆర్థిక సభలో భారత ప్రతినిధి వర్గంవారు కేంద్రీకరించి పాటుపడేరని కూడా ఆయన తెలిపెను.

సంస్థానమంతటా మద్యపాన నిషేధానికి పల్లకాదు

తిరువనంతపురము. ఆగస్టు 30: "సంస్థానంలో సర్వత్రా మద్యపాన నిషేధాన్ని పూర్తిగా అమలుజరిపించే వుద్దేశ్యం తిరువాన్కూరు ప్రభుత్వానికి లేదు." అని సదరు ప్రభుత్వపు దివానున్ను, శ్రీమూలం శాసనసభకు అధ్యక్షుడున్ను అయిన సర్ సి. పి. రామస్వామయ్యరుగారు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఖండితంగా చెప్పివేశారు.

"మద్యపాన నిషేధాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం వుద్దేశించిందా?" అని ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు దివాన్ అధ్యక్షుడు సమాధానమిస్తూ, మద్యపాన మూల ధరలను సిలయినంతగ విపరీతంగా పెంచడంద్వారా ప్రజలపాలిటికి ఈ మద్యపానాన్ని మిక్కిలి వ్యయప్రయాస సాధ్యమయింపగా చేసివేసి, తన్మూలంగా ఈ తాగుడు వాడుకను క్రమక్రమంగా తగ్గించివేయడం ప్రభుత్వంవారి సంకల్పమని ఎల్లడించారు. దేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధం పూర్తిగా అసాధ్యమనీ, అంగుళాలూ మరీ విపరీతమైన బ్రహ్మాండమైన కొంకాయ తోపులూ, తాటితోపులూగల తిరువాన్కూరు సంస్థానంలో అది మరింత అసాధ్యమనీ వివరిస్తూ, సంపూర్ణ నిషేధం ఎన్నటికయినా విఫలం కాక తప్పదనీ, ఏగా అది కొంగబట్టిలా మండిలెన అక్రమాలకు దారితీస్తుందనీ అధ్యక్షులవారు సెలవిచ్చిరి.

జర్మనీలోని పి. ఆర్. పి. సర్వీసులను సోవియట్ రాయబారివారిని నడిపించమని హిట్లరు ఉత్తరవు దేసినట్లు ఆర్మ్సుసేనియా ప్రకటించింది.

గాంధిజిన్నా సమావేశం

9 వ తేది జరుగును

వార్ధా, ఆగస్టు 31: గాంధీ జిన్నా సమావేశం సెప్టెంబరు 9 వ తేదీ జరుగునని యు 8 వ తేదిన బొంబాయికి ప్రయాణమగుటకు గాంధీగారు సర్వసన్నద్ధులయ్యారు అట లు గావించుకొనియున్నారట. ఇచ్చట విచారింపగ తెలియుచున్నది.

జిన్నాకు గాంధీజీ లేఖ

వర్ధా, సెప్టెంబరు 1: సెప్టెంబరు 9 వ తేదీన బొంబాయిలో కలుసుకుందామని జిన్నాకు గాంధీజీ వ్రాసినట్లు తెలుస్తోంది.

ఉత్తర ఫ్రాన్సు

1 వ పేజీ తరువాయి

ఈ మహాసంగ్రామం ప్రారంభమైనప్పుడు జర్మనులు ఫ్రాన్సుపై ఏ ప్రాంతంనుంచి దాడిచేస్తూ మట్టడి ప్రారంభించారో అదే ప్రాంతంలో చేరినవని రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

జనరల్ పాటన్ ఆధ్వర్యం క్రింద పోరాడుతున్న తృతీయ అమెరికన్ సైన్యం గస్టీ దళాలు ఆర్గోనీ అడవిలో చేరినవి. గత మహాయుద్ధంలో కూడా అమెరికన్ సేనలు ఇదే ప్రాంతంలో పోరాడినవి.

పీయిసీనదికి తూర్పుగా మిత్రసేనలు చక్రబంధ వ్యూహం కారణంగానూ, ప్రస్తుత యుద్ధపరిస్థితి కారణంగానూ పీయిసీ, సువ్వల్ మాట్టనదుల మధ్యగా జర్మనులు మరికొంత తిరోగమనం సాగించారని జర్మన్ విదేశవార్తా సంస్థ ప్రకటన. పారిసుకు ఉత్తరంగా తమసేనలను విధీ విరామంలేకుండా తరుముతున్న మిత్రసేనల విజృంభణమును అరికట్టినట్లుకూడా నేటి జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. బ్యూనయిస్‌కు ఉత్తరంగా ముట్టడిస్తున్న మిత్రసేనలపై ఎదురుదాడులను జర్మనులు ప్రారంభించారట. లోవ్-రీస్ ప్రాంతంలో ఉభయపక్షాలకూ మధ్య తీవ్రయుద్ధం సాగిందనీ, మిత్రబాంబులు మరికొన్ని విజయాలను సాధించినవనీకూడా శత్రు ప్రకటనే తెలుపుతున్నది.

పీకీనది మీద క్లెయిర్ సమీపంలో దాటిన బ్రిటిష్ సేనలు ద్వీపకల్పంపై చిన్న బ్రిడ్జిహెడ్‌ను ఏర్పాటు చేసుకున్నవని కెనడియన్ సేనలతోవున్న రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

రెక్కల బాంబుల తీరంపైకి

బ్రిటిష్ టాంకులు ఒక్కమ్మడిగా విరుచుకుపడి వశపరుచుకున్న అమీన్స్ పట్టణం సోమవదిపై వున్నది. జర్మనుల రెక్కల బాంబులు స్థావరాలున్న పాస్ డి కలే తీరంపైకి సాగుతున్న మిత్రవిజృంభణలో ఇది భాగమేనని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. 24 గంటల వ్యవధిలో 27 మైళ్ల పురోగమన ఫలితంగా అమీన్స్ మిత్రసేనలకు వశపడింది. మిత్ర అగ్రదళాలు సోమవదిని దాటినవి ఈ నదిపై ఏర్పడిన బ్రిడ్జిహెడ్‌ను బలపరచడానికి అంగబలం, ఆయుధబలంకూడా విపరీతంగా చేర్చబడుతున్నది. ఈ బ్రిడ్జిహెడ్ నందు ఇంగ్లీషు ఛానల్ తీరానికి 40 మైళ్లదూరం మాత్రమే; డంకర్క్ రేవు 80 మైళ్ల దూరంలో వున్నది. బెల్జియం ఈశాన్యం సరిహద్దు 60 మైళ్లలో వున్నది.

మాంట్‌గోమరీ వ్యూహం

జనరల్ మాంట్‌గోమరీ ఈ కింది మూడు పద్ధతులలో ఏ ఒకదానైనా అనుసరించవచ్చు:

(1) సోమవదికి తూర్పు ఒడ్డుపైగా సముద్రతీరంపైకి విజృంభించి రెండు రేవులనీ, నదికి మధ్యవున్న 15 జర్మనుదళాల భాగాలను రెండుగా చీల్చివేయడానికి యత్నించడం. (2) ఉత్తరదిశకు పాస్ డి కలేపైకి విజృంభించి రెక్కలబాంబుల స్థానాలను పట్టుకోవడం. (3) ఈశాన్యదిశగా బెల్జియం వైపే పురోగమించడం.

సోమవద్ద జర్మనులు నిలిచి పోరాడవచ్చునని ఒకప్పుడు అనుకున్నాము. కాని అలా జరగలేదు. రెండు గోజులలో మాంట్‌గోమరీ సేనలు 60 మైళ్లు పురోగమించినవి.

త్రిశూలపు ముట్టడి

రోయెన్ మొదలు లమోన్ వరకు విస్తరించివున్న రంగంలో మిత్రసేనలు 3 పాయలుగా, ఉత్తర ఈశాన్యదిశలగా పెద్ద పెట్టున ముట్టడి సాగిస్తున్నవని రాయిటర్ ప్రత్యేకవిలేఖ! ప్రకటన. ఫ్రాన్స్ గ్రామీణులు పోర్కడా నిల్వచేసే లేదు; నిలిచే ఉద్దేశమే వున్నట్లు కనబడదు.

డంకర్క్ దిగ్బంధనం

రోయెన్ పట్టుకున్న కెనడియన్ సేనలు ఈశాన్యదిశగా 15 మైళ్లలోవున్న బూషీ పట్టణాన్ని చేరినవి. అమీన్స్‌పైగా సోమవదిని దాటిన బ్రిటిషు టాంకులు డంకర్క్‌రు సంగమస్థానంలో పడినవి. సోమ్ బ్రిడ్జి హెడ్ ఉభయపార్శ్వాలకూ విస్తరించింది. అమీన్స్‌కు తూర్పుగా 10 మైళ్లలో వున్న కోర్బీని మిత్రసేనలు చేరుతున్నవి.

పీకీనదికి తూర్పుగా మిత్రసేనలు సీన్ నదిని దాటి పెర్సీలోని ప్రాంతమంతటినీ ఆక్రమించుకున్నవి. మరొక మిత్రదళం సెల్లెస్ ఉత్తర ప్రాంత అడవులలో ప్రవేశించింది.

ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

తీర్మానాలు

ఆంధ్రదేశ గ్రంథాలయ 25 వ మహాసభ నిరంగలజిల్లాలో జయప్రదంగా జరిగింది. పాఠశాలలు, అభివృద్ధిపరిచుటకు ప్రజల జనక గ్రంథాలయాలు వ్యాప్తికై పలువారి గ్రంథాలయోద్యమ వ్యాప్తికై పలువారి క్రింది సూచనలు చేసెను.

మదరాసు రాష్ట్రంలోనూ, నిజాంరాష్ట్రంలోనూ, తెలుగు ప్రాంతాలు కాస్త్రీయ సమీపనలు ప్రత్యేకంగా వెంటనే ఏర్పాటుచేయవలసిందిగా భారత, వైజాం ప్రభుత్వాలను సభవారు కోరుకున్నారు. ప్రస్తుతం హైదరాబాదు, మదరాసు లేజిసిలేచరులో, తెలుగు కార్యక్రమాలలో గ్రంథాలయ వయోజన విద్యాసంబంధమైన కార్యక్రమాలు విరివిగా వుండవలెను.

గ్రంథాలయ శాస్త్రానికి సంబంధించిన డిప్లొమాకోర్సును యేర్పాటుచేయవలసిందిగాను, ఆ డిప్లొమాకోర్సు దేశభాషలలోనే ఉండవలెనని అన్ని విశ్వవిద్యాలయాలనూ ముఖ్యంగా మదరాసు, ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలను, యీ సభవారు కోరుచున్నారు.

సాధారణముగా ప్రతిగ్రామములోను, పాఠశాలల నిర్వహించు ఉపాధ్యాయుల ద్వారా గ్రంథాలయోద్యమమును సులువుగా వ్యాపింపచేయవచ్చును. కాబట్టి బోధనాధ్యాపన పాఠశాలలు, కళాశాలల పాఠ్యప్రణాళికలో, గ్రంథాలయ నిర్వహణ శాస్త్రముకూడా చేర్చించి, బోధించుచు యేర్పాటు చేయవలెనని వివిధ ప్రభుత్వ విద్యాశాఖలవారిని కోరడమైనది.

ఆంధ్రదేశములోని గ్రంథాలయముల వారందరును, నిరక్షరాస్యత ప్రచారమును నేటి పరిస్థితులలో ప్రథమ గణ్యముగ నంగీకరించి సాధింపవలసినదని హెచ్చరించడమైనది.

వయోజన విద్యను వ్యాపింప జేయడానికి, విశేషమైన ప్రచార మావశ్యకము కాబట్టి, ఆంధ్రదేశములోకి యువకబృందరు కూడ గ్రంథాలయ యాత్రలను ఆయా ప్రాంతములలో చక్కగా నడిపి ప్రచారమును సాగించవలసినదని కోరడమైనది.

ఆంధ్ర దేశములో వయోజన విద్యా ప్రచారమును ఉత్సాహములో నిర్వహించుచున్న యువక బృందములను, తదితర కార్యకర్తలను ఈ సభవారు రక్షించుచున్నారు.

వయోజన విద్యకు సుశిక్షిత సేవకబృందమవసరము కావున వయోజన విద్యా బోధకులనిమిత్తము శిక్షణతరగతులను విరివిగ నేర్పరచవలసినదని ప్రభుత్వములను విశ్వవిద్యాలయములవారిని, స్థానికసంస్థల వారిని, వయోజనవిద్యయం దభిమానముగల ప్రజాసంస్థలవారిని ఈ మహాసభవారు కోరుచున్నారు.

"గోపి పత్రిక"

నెల్లూరు పట్టణమున "గోపిపత్రిక" నడుపుచున్న శ్రీ యింద్రకంటి సుబ్రహ్మణ్యం గారి కృషికి యీ సభవారు సంతోషించుచున్నారు అవకాశమున్న ఉదారులు వీరి ప్రయత్నమునకు ధనరూపమున సహాయము చేయగోరుచున్నారు.

ఈ పద్ధతిని ఆంధ్రదేశములో వీలైన చోట్లలో అమలుజరుపుటకు గ్రంథాలయాభిమానులకు హెచ్చరించుచున్నారు.

అక్షరాస్యత ప్రచారమునకు అవసరమైన గ్రంథ సామగ్రిని ఇతర పరికరములను సమకూర్చి ప్రకటించి, సేకరించి, బోధకుల కందుబాటులో నుంచుటకు ఆంధ్ర గ్రం. సంఘములవారు, ఇతరవిద్యార్థి సంస్థలు అన్ని విధముల ప్రయత్నపడవలసినది.

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమం, ఆంధ్రదేశంలోని, అన్ని భాషల గ్రంథాలయాల అభివృద్ధికై ఏర్పడియున్నది. కాబట్టి యికముందు ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలో ప్రత్యేక శ్రద్ధవహించి ఆంధ్రదేశంలోగల అన్ని భాషల గ్రంథాలయాల ప్రాతిధ్యాన్ని, సహకారాన్ని ఇప్పటికంటె హెచ్చుగా సంపాదించవలయునని పాలకవర్గమువారిని ఈ మహాసభవారు కోరుతున్నారు.

గ్రంథములపట్టిక ప్రచురణకై కవులు పండితులు గ్రంథప్రకాశకులు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారి ప్రయత్నమునకు తోడ్పడవలసినదని దినపత్రికవారు కోరుచున్నారు.

ఇరుమండలనుండి నిర్మాణకార్యక్రమ సేవకులలో అనగా కార్యకర్తలను గ్రంథాలయ శాస్త్రవేత్తలచే నిర్వాహక సమస్యలపై పాఠముల నేర్పాటుచేయుట బాగుండునని ఈ సభవారు రక్షిప్రాయపడుచున్నారు.

రాజోలు గ్రంథాలయ మహాసభకు ఆంధ్ర విరుదుమణిని అధ్యక్షులుగా ఎన్నుకొనుట బాగుండునని ఈ సభవారు సూచించుచున్నారు.

హైదరాబాదు రాష్ట్రంలో గ్రంథాలయాభివృద్ధికై ఉద్యోగులపట్టిక ఇటలకముగా నటనే సమకూర్చవలయునని యీ హైదరాబాదు రాష్ట్రపు ప్రతి పల్లెపట్టు ప్రజలు కలలుగంటూ ఆశ్చర్యపడుచున్నారు. ప్రాధాన్యతక్రమంలో, ఎక్కువగా ప్రాధాన్యత సర్వతోముఖంగా తెలుగునకు యిప్పించు ప్రయత్నము ప్రభుత్వమువారును పట్టులు పరిపాలనలో వయోజన విద్యకు కోరవలసిన కాలములు. కాబట్టి అట్టి ప్రయత్నము కొనసాగవలసియే యీ సభవారు కోరుచున్నారు.

రాజోలు మహాసభను రాయలసీమలో కర్నూలు జిల్లా ఆలంపూరులో జరుపుటకు పంపిన ఆహ్వానాన్ని ఈ సభవారు అభినందన పూర్వకంగా అంగీకరిస్తున్నారు.

గోదావరి 16 అడుగుల వరద

800 ఎకరాలలో పంటనష్టం

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 1: ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఇటీవల గోదావరి వరదలనూర్చి కొన్ని పత్రికలలో ప్రకటించబడినవి. ఈ తరువ వివరాలు ప్రజలకు తెలియవలెనని ప్రకటించుచున్నాను:

ఆగస్టు 22 నుండి 26 వరకు గోదావరి నదిలో వరదలు వచ్చినవి. ఆనకట్టపై 16 అడుగులమేర నీరు ప్రవహించి, పట్టిసీమ తూర్పు, పడమర గోదావరిజిల్లాలలో కొన్నిప్రాంతాలు నీటిమయమయ్యెను. ప్రాణహానిలేదు. రక్షణ నిమిత్తము తాత్కాలికంగ కలిగినది.

తూర్పుగోదావరిజిల్లాలో పిఠాపురంగ్రామమునందును, మరికొన్నిచోట్ల నీటిమయమయి 800 ఎకరాల మెరక పంటకు నష్టం వచ్చెను. పడమట గోదావరిలో పోలవరము పట్నంలోను, నర్సాపురం తాలూకాలో కొన్ని గ్రామాలకు వరద వచ్చెను. కొద్ది ప్రాంతంలో పంట మునిగిపోయింది. ఇతరఆస్తికినష్టం చాలకొద్దిగా.

గన్నవరం ఆస్పిటల్ చెడినది. యెంత వరకు చెడినదో దానివల్ల ఆసుపత్రిలో నీటిసరుకుకు యెట్టిబాధ్యం కలుగునో యిపుడపుడే చెప్పలేము లేదు. ఇనిశ్శేశ్వరం సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరు అతని శిబ్బంది అపుడే అచటికిపోయి తగు శ్రద్ధ తీసుకొనుచున్నారు.

వరదవచ్చిన చోట్లవుండి ప్రజలు భద్రమగు స్థలములకు పంపబడిరి. జిల్లా కలక్టరులు తగు సహాయకార్యములు చేయుచున్నారు.

వరద యిపుడు తగ్గిపోతున్నట్లు తెలియవస్తోంది.

జర్మనీ నణచివేయు ప్లాన్

అనుకొన్నదానికంటె చురుకుగా జరుగుచున్నది

జనరల్ ఐసెన్‌హోవరు ప

శివాజీ

కుట్టుదారము

కుట్టేందుకుగాని, అతుకువేసేందుకు గాని మీరు కొనగలవాటిలో ఉత్తమమైనది.

ఇండియాలో తయారుచేయబడినది:

ఎకింత్రెడ్ కంపెనీ లిమిటెడ్,

బాంక్ ఆఫ్ బరోడా బిల్డింగు, అపాలోబిందర్, బొంబాయి. 1

పక్షవాతము నరము బలహీనతయందు

తిరబల 101 వాడి ఆయుర్వేదిక్ ఔషధము

ఆయువరము

వాడిచూడుడు. తృప్తి చెందుడు.

ఆయుర్వేదాచార్య ఎ. మాధవమీనన్, ఎ. ఎం. ఎ. సి, కళాపల్లింగు ఫిజిషియన్.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

107 బ్రాడ్‌వే, మద్రాసు

కుష్ఠు, బొల్లి వైగెరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

Emergency call

The I.A.M.C. urgently needs Licentiates

The army offers scope for specialization in all branches of surgery and medicine with improved facilities for professional and technical training.

Qualifications: Applicants must be fit for active military duty, below 45 years of age and possess the L.C.P.S., L.S.M.F., L.M.F., L.M.P. or an equivalent medical qualification, entitling them to be registered medical practitioners.



Licentiates receive their commissions direct into the Indian Land Forces and are posted to the I.A.M.C.

"A" CLASS SERVICE: Provides for general service and an opportunity for service overseas. Pay Rs. 400 p.m. for 2nd Lieuts. to Rs. 1,350 p.m. for Lieut.-Colonels.

